క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



ఎన్‌డీసీసీబీలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ రమేష్‌రెడ్డి

సుభాష్‌నగర్: నగరంలోని డీసీసీబీలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని చైర్మన్ కుంట రమేష్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందడానికి, ఖాతాదారులు, వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల దాహర్తిని తీర్చేందుకు చలివేంద్రం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రతిఒక్కరూ తోచిన మేరకు మానవ సేవ చేయాలని పిలుపునిచ్చారు. బ్యాంకు సీఈవో నాగభూషణం వందే, జీఎం లింబాద్రి, డీజీఎం గజానంద్, ప్రధాన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు బెటాలియన్‌లో పాత సామగ్రి వేలం

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ ఏడో బెటాలియన్(డిచ్‌పల్లి)లో పాత టైర్లు, బ్యాటరీలు, ఇతర సామగ్రిని ఈ నెల 2న(శుక్రవారం) వేలం వేయనున్నట్లు కమాండెంట్ సత్యనారాయణ బుధవారం తెలిపారు. వాహనాలకు సంబంధించిన 185 టైర్లు, 83 బ్యాటరీలను శుక్రవారం ఉదయం 11 గంటలకు వేలం వేయడానికి నిర్ణయించామన్నారు. ఆసక్తి గల వ్యాపారులు ఈ వేలం పాటలో పాల్గొని సామగ్రిని దక్కించుకోవచ్చన్నారు. ఒకవేళ వేలంలో ఏదైనా తప్పు జరిగినట్లు తేలితే వేలం రద్దు చేయడానికి కమాండెంట్‌కు పూర్తి అధికారం ఉన్నట్లు ఆయన తెలిపారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

రెంజల్(బోధన్): నీలా శివారులో గల వాగు నుంచి బుధవారం రాత్రి అక్రమంగా ఇసుక తవ్వకుని తరలిస్తున్న రెండు ట్రాక్టర్‌లను సాటాపూర్ శివారులో పట్టుకుని స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి కేసు నమోదు చేసినట్లు వివరించారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

బసవేశ్వర జయంతి



బసవేశ్వర చిత్రపటానికి పూలమాల వేస్తున్న వీరశైవ లింగాయత్ సభ్యులు

నిజామాబాద్‌నాగారం: వీరశైవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా బసవేశ్వర్ మహారాజ్ 894వ జయంతి బుధవారం నగరంలో నాందేవ్‌వాడలో నిర్వహించారు. శివాజీచౌక్‌లో బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలువేసి నివాళుర్పించారు. గురప్ప స్వామి, చంద్రకాంత్, ప్రభాకర్ అప్ప, సాయి బసవ, నందుఅప్ప, గజనం అప్ప, కిరణ్ అప్ప, శివప్ప, భద్రప్ప, రాజప్ప స్వామి పాల్గొన్నారు.

కలెక్టరేట్ కార్యాలయంలో..

నిజామాబాద్‌అర్బన్: జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం ఘనంగా మహాత్మా బసవేశ్వర జయంతి నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.అదనపు కలెక్టర్ అంకిత్ పాల్గొని బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారులు పాల్గొన్నారు.

బల్దియా ఆధ్వర్యంలో చలివేంద్రాలు

- నగరలోని 14 కూడళ్లలో ఏర్పాటు
- తొలిసారి ఏర్పాటు చేసిన బల్దియా సిబ్బంది

నిజామాబాద్ సిటీ: మే నెల ప్రారంభంలోనే ఎండలు మండుతున్నాయి. భానుడు భగభగలను జనం తాళలేకపోతున్నారు. పనుల కోసం బయటకు వెళ్లేవారికి ఎండవేడికి నోరెండిపోతుంది. నగర ప్రజల అవసరాలను గుర్తించిన బల్దియా అధికారులు నగరంలోని పలుచోట్ల చలివేంద్రాలు ఏర్పాటుచేశారు. గతంలో లేనివిధంగా తొలిసారి నిజామాబాద్ నగరంలో చలివేంద్రాలు ఏర్పాటుచేశారు. పెద్ద పెద్ద రంజన్‌లు ఏర్పాటుచేసి అందులో మున్సిపల్ సిబ్బంది చల్లటి నీటిని ఏర్పాటు చేస్తున్నారు.

ముఖ్యమైన కూడళ్లలో...

నిజామాబాద్‌లోని ప్రధాన కూడళ్లలో ఈ చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని కమిషనర్ దిలీప్ కుమార్ సూచించారు. దాంతో వెంటనే మున్సిపల్ ఈఈ మురళీమోహన్‌రెడ్డి సూచనలతో ప్రజలు రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను ఎంచుకున్నారు. ఎన్టీఆర్ చౌరస్తా, నెహ్రూపార్కు, గౌతంనగర్, కంఠేశ్వర్, ఫులాంగ్ చౌరస్తా, గౌతంనగర్ రైతుబజార్, వర్ని చౌరస్తా, రాజరాజనరేంద్ర థియేటర్ చౌరస్తా, ఎల్లమ్మగుట్ట చౌరస్తా, నాందేవ్‌వాడ శివాజీ చౌక్, వినాయక్‌నగర్ హనుమాన్ జంక్షన్, అర్సపల్లి కమాన్, సారంగపూర్ వెళ్లే గోదాం రోడ్డు వంటి ప్రధాన కూడళ్ల సమీపంలో తాగునీటి కేంద్రాలు నెలకొల్పారు. వేసవి కాలం ముగిసేవరకు ఈ చలివేంద్రాలు నిర్వహిస్తారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు చలివేంద్రాల్లో చల్లని తాగునీరు లభ్యమవుతుంది. నీరు శుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక పారిశుధ్య బృందం నుంచి చలివేంద్రానికి ఒకరు చొప్పున నియమించారు. వేసవి కాలం మొత్తం వారు ఇదే డ్యూటీలో ఉంటారు.



ప్రజలకు నీటిని అందిస్తోన్న మున్సిపల్ ఈఈ సుదర్శన్



ఎల్లమ్మగుట్టలో ఏర్పాటు చేసిన చలివేంద్రం

నగరవాసుల దాహార్తిని తీర్చేందుకే..



ఇందూరువాసుల దాహర్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేశాం. గతంలో బల్దియా ఈ పనులు చేయలేదని తెలిసింది. ముఖ్యమైన 14 కూడళ్లలో ముందుగా ఏర్పాటు చేశాం. నీటిని శుభ్రంగా ఉంచేందుకు, గ్లాసుల్లో ఇచ్చేందుకు సిబ్బందిని నియమించాం. త్వరలో మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేస్తాం.
– దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం



చలివేంద్రాలు సాధారణంగా స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేస్తాయి. అయితే ఈసారి కొత్తగా బల్దియా అధికారులు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం. ప్రజలు ఎక్కువగా తిరిగే చోట, బస్‌స్టేషన్, రైల్వేస్టేషన్, సినిమా థియేటర్ల వద్ద కూడా చలి వేంద్రాలు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. వీటిని పేదలు ఎక్కువగా వాడతారు. – మహేష్, కంఠేశ్వర్‌వాసి

'పది'లో ప్రభుత్వ విద్యార్థుల జోరు



బోర్గాం(పి) జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

మోపాల్: మోపాల్ మండలంలోని 17 ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో పదోతరగతి ఫలితాల్లో 98.77 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో గేమ్‌సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 817 మంది విద్యార్థులకుగాను 807 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ప్రభుత్వ పాఠశాలలు మంచిప్ప, ముదక్‌పల్లి, బాడ్సి, మోపాల్, కులాస్‌పూర్, కంజర్, న్యాల్‌కల్, సిర్‌పూర్, మోపాల్ కేజీబీవీ, మహాత్మాజ్యోతిబాపూలే బాలుర గురుకుల విద్యాలయం, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలతోపాటు ప్రయివేటు పాఠశాలలు శ్రీసాయి విద్యానికేతన్, ఇంద్రాణి, శార్వాణి పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయన్నారు. బోర్గాం(పి) జెడ్పీహెచ్ఎస్‌లో 194 మంది విద్యార్థులకుగాను 187 మంది(96శాతం) ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. మండలంలో ఇంద్రాణి పాఠశాల విద్యార్థి హేమశ్రీ 578 మార్కులు సాధించగా, ముదక్‌పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి శ్రీహృదయ 557 మార్కులతో టాపర్‌గా నిలిచారన్నారు. కంజర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో 79మంది విద్యార్థులకుగాను 46 మంది 500 పైచిలుకు మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ విజయలలిత తెలిపారు. బోర్గాం(పి) జెడ్పీహెచ్ఎస్‌లో 15 ది విద్యార్థులు 500 చిలుకు మార్కులు సాధించడంతో వారిని బుధవారం పాఠశాలలో హెచ్ఎం శంకర్ సహా ఉపాధ్యాయులు అభినందించారు.

రూరల్ మండల పరిధిలో..

నిజామాబాద్ రూరల్: మండలంలోని 10 ఉన్నత పాఠశాలల్లో మొత్తం పదవ తరగతి విద్యార్థులు 311 మంది ఉండగా అందులో 298 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో తెలిపారు. ఖానాపూర్, గుండారం, మల్కాపూర్(ఎం) ముబారక్ నగర్ ఉన్నత పాఠశాలల్లో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

ఇందల్వాయిలో 97.57 శాతం..

ఇందల్వాయి: ఇందల్వాయిలో 493 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 481 మంది ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో శ్రీధర్ తెలిపారు. మండలంలో 97.57 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గన్నారం హై స్కూల్‌కు చెందిన హర్షజ్ఞ 566 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది.

డిచ్‌పల్లిలో 96.85 శాతం..

డిచ్‌పల్లి: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విక్టరీ హైస్కూల్ (టీజీఎస్పీ 7వ బెటాలియన్) విద్యార్థిని కె. సిరిచందన 584 మార్కులతో డిచ్‌పల్లి మండల టాపర్‌గా నిలిచారు. పదవ తరగతి పరీక్షలకు మొత్తం 1237 మంది విద్యార్థులు హాజరు కాగా 1198 మంది ఉత్తీర్ణత (96.85 శాతం) సాధించారు.

అభ్యాస విద్యార్థుల సత్తా



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ అన్నపూర్ణ

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని అభ్యాస స్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. బి.అక్షయ(574), ఎస్ .రిషిత(572), సీహెచ్ వైష్ణవి(568) మార్కులు సాధించారు. స్కూల్ కరెస్పాండెంట్ చెన్న అన్నపూర్ణ , డైరెక్టర్ పి. శ్రీనివాస్, శ్రీకాంత్, ప్రిన్సిపల్ మాధవి విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు.

సిరికొండలో 99.7 శాతం..



581, కెతావత్ శివ, సత్యశోధక్ పాఠశాల

సిరికొండ: సిరికొండ మండలం విద్యార్థులు పదవ తరగతిలో 99.7 శాతం ఉత్తీర్ణత సాధించారు. 599 మంది పరీక్షలు రాయగా 597 మంది ఉత్తీర్ణులయ్యారు. 17 పాఠశాలలకుగాను 15 పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత నమోదైంది. 581 మార్కులతో గడ్డమీది తండాకు చెందిన సత్యశోధక్ పాఠశాల విద్యార్థి కెతావత్ శివ మండల టాపర్‌గా నిలిచాడు. మండలంలో పదవ తరగతి ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత రావడంతో ఎంఈవో రాములు హర్షం వ్యక్తం చేశారు.

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు



పదవీ విరమణ పొందిన వారితో సీపీ సాయిచైతన్య, ఇతర పోలీసు అధికారులు

ఖలీల్ వాడి: ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదని సీపీ పోతరాజు సాయిచైతన్య అన్నారు. నిజామాబాద్ పోలీస్ శాఖలో ఏప్రిల్ 30న పదవీ విరమణ చేసిన వేల్పూర్ ఏఎస్సై ఎం.యాదగిరి, జూనియర్ అసిస్టెంట్ ఎ.బాల్‌కిషన్ పదవీ విరమణ పొందారు. వీరికి పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సన్మానం చేసి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో ఎంతో పని ఒత్తిడితో విధులు నిర్వహించి ఎలాంటి రిమార్కు లేకుండా పదవీ విరమణ చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఏవో అనిషా బేగం, ఆఫీస్ సూపరింటెండెంట్లు శంకర్, బషీర్ అహ్మద్, వనజ, స్పెషల్ బ్రాంచ్ సీఐ శ్రీశైలం, సీఐలు తదితరులున్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	98,200	వెండి(కిలో)	1,02,000
22 క్యారెట్స్	90,650	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	గాజరుగడ్డ	40	80
బెండకాయ	35	50	పచ్చిమిర్చి	40	60
జీరకాయ	50	80	దోసకాయ	12	24
దొండకాయ	25	50	ఆలుగడ్డ	25	50
బీర్నీసుకాయ	80	120	గోబిగడ్డ	12	24
కాకరకాయ	35	60	గోబిపువ్వు	35	60
వంకాయ	20	40	బీట్‌రూట్	20	40
పాలకూర	15	30	కరివేపాకు	60	100
మెంతికూర	70	100	చామగడ్డ	60	80
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	80	మామిడికాయ	20	40

–సుభాష్‌నగర్

మేడే వేడుకలను విజయవంతం చేయాలి



మేడే పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జేపీ గంగాధర్

డిచ్‌పల్లి: కేంద్ర ప్రభుత్వం కార్మికులకు ఉరితాళ్లుగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే వెనక్కు తీసుకోవాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి జేపీ గంగాధర్ డిమాండ్ చేశారు. గురువారం జరుపుకోబోయే 139వ మేడే వేడుకలను కార్మికులు విజయవంతం చేయాలని ఆయన కోరారు. బుధవారం డిచ్‌పల్లి మండల కేంద్రంలో మేడే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేపీ గంగాధర్ మాట్లాడుతూ.. కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు.నేతలు బి.భారతి, కార్మికులు పాల్గొన్నారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

వేల్పూర్: వేల్పూర్ మండలం పచ్చలనడ్కుడలో ఉపాధిహామీ కూలీలకు స్థానిక కాంగ్రెస్ నాయకులు బుధవారం ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఉదయం తొందరగా వచ్చి ఎండ తీవ్రత ఎక్కువ కాకముందే పనులు ముగించుకొని వడదెబ్బ తగులకుండా రక్షించుకోవాల ని కూలీలకు సూచించారు. గ్రామ కాంగ్రెస్ అ ధ్యక్షుడు గుడాల మోహన్, జిల్లా కిసాన్ కాంగ్రె స్ ఉపాధ్యక్షుడు టక్కర్ గంగాధర్, లింగేశ్వర్, బుల్లెట్ రమేశ్, సీహెచ్ మోహన్, కుర్మ రాజేందర్, అలీమొద్దిన్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి



స్వామీజీని సత్కరిస్తున్న బ్రహ్మానంద సరస్వతి, భక్తులు

డిచ్‌పల్లి: ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకుని నిత్యం భగవంతుని స్మరించాలని, దీంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఇందూరు సాధుపరిషత్ ప్రచార కార్యదర్శి కృష్ణానంద స్వామి సూచించారు. అమృతాపూర్‌లోని పరమహంస సచ్చిదానంద సద్గురు శబరిమాత ఆశ్రమం ఆవరణలోని శ్రీలక్ష్మీనారాయణ మందిర 7వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ వ్యవస్థాపకులు బ్రహ్మానంద సరస్వతి(బాల్‌దాస్ మహారాజ్) నేతృత్వంలో మహాయాగం నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన స్వాములు పాల్గొని భక్తులకు ప్రవచనాలు బోధించారు. ఆశ్రమ నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆశ్రమ నిర్వాహకులు, భక్తులు స్వామిజీలను ఘనంగా సత్కరించారు.

ఘనంగా శ్రీశ్రీ జయంతి

నిజామాబాద్ రూరల్: నగరంలోని సుభాష్‌నగర్‌లో బుధవారం పెన్షనర్లు, సీనియర్ సిటిజన్లు శ్రీశ్రీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్‌నగర్ ఇన్కమ్ టాక్స్ భవనం దగ్గర నగరంలోని కవులు, కళాకారులు, సాహితీ వేత్తలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరంగం శ్రీనివాస్(శ్రీశ్రీ)చిత్ర పటానికి నివాళులర్పించారు. అనంతరం సంగీత విభావరి ఏర్పాటు చేశారు.

కొత్త చట్టంతో సాదాబైనామా క్రమబద్ధీకరణ సులభతరం

అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్



రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు, సూచనలు ఇస్తున్న అదనపు కలెక్టర్ కిరణ్

నిజామాబాద్ రూరల్: ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టంతో ఇక సాదాబైనామా క్రమబద్ధీకరణ, పీవోటీ ల్యాండ్ మ్యుటేషన్ సులభతరం కానుందని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం గుండారం రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రైతులకు అందుబాటులోకి తీసుకురానున్న భూభారతి చట్టం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ సమస్యలు తహసీల్దార్ ఆధ్వర్యంలో పరిష్కారం కాకుంటే ఆర్డీవో, అక్కడ పరిష్కారం కాకుంటే కలెక్టర్ వద్దకు వెళ్లే అవకాశం భూభారతిలో ఉందన్నారు. ట్రిబ్యునల్‌కు సైతం వెళ్లవచ్చన్నారు. అనంతరం స్థానిక రైతులను భూసమస్యలు అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ అనిరుధ్, మండల వ్యవసాయ అధికారిణి హీరా జాదవ్, గుండారం సింగిల్ విండో చైర్మన్ దాసరి శ్రీధర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాగిర్తి బాగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లయ్య, కోర్వ గంగానర్సయ్య రైతులు పాల్గొన్నారు.

మండల మహిళా సమాఖ్య కార్యవర్గం ఎన్నిక



కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఏపీఎం మోహన్

మోపాల్: మోపాల్ మండల మహిళా సమాఖ్య కార్యవర్గాన్ని బుధవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా కాటం మమత (న్యాల్‌కల్), కార్యదర్శిగా సిర్పాపల్లి లత(కంజర్), కోశాధికారిగా ఆసది లలిత(చిన్నాపూర్)ను ఎన్నుకున్నారు. అనంతరం ఏపీఎం మోహన్ కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. అంతకుముందు మండల సమాఖ్య అధ్యక్షురాలు రేవతి అధ్యక్షతన కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. డీపీఎం సంధ్యారాణి ముఖ్యఅతిథిగా హాజరై మహిళా సంఘాలు చేపడుతున్న పనులు, పలు అంశాలపై చర్చించారు. 40 ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు మహిళా సంఘాలతో కుట్టించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఏపీఎం మోహన్ అన్నారు. మంచిప్పలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం కొనసాగుతుందని, మహిళా శక్తి పథకంలో భాగంగా ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు బ్యాంకు రుణాలు, స్త్రీనిధి రుణాలు ఇస్తున్నామని పేర్కొన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ధర్పల్లి: ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పేర్కొన్నారు. ధర్పల్లి, గోవింద్ పల్లి, ఇందిరానగర్ తండా, మోబిన్ షాబ్ తండా, బేలియ తండా, మరియా తాండ, దమన్నపేట్ గ్రామాల్లో పర్యటించి రూ.12 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ధర్పల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ధర్పల్లి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి జిల్లాలోనే నంబర్ వన్ గ్రామంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు బాగా లేకున్నా ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేసి తీరుతామన్నారు. త్వరలోనే రేషన్ కార్డులను అర్హులకు అందజేస్తామన్నారు. అనంతరం కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. తహసీల్దార్ మాలతి, ఎంపీడీవో బాలకృష్ణ, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, నేతలు ఆర్మూర్ బాలరాజ్, చెలిమెల నర్సయ్య, మిట్టపల్లి గంగారెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

జీవో విడుదల చేయడం శుభపరిణామం



మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ భరద్వాజ్

నిజామాబాద్ నాగారం: తెలంగాణ ప్రభుత్వం అన్ని భాషల జ్ఞానాన్ని విద్యార్థులందరికీ అందించాలని అన్ని భాషలతో పాటు సంస్కృత భాషను కూడా గవర్నమెంట్ ఇంటర్ కళాశాలల్లో ప్రవేశపెట్టాలని కొన్ని రోజుల క్రితం జీవో విడుదల చేయడం మంచి శుభపరిణామని నిజామాబాద్ జిల్లా సంస్కృత అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ భరద్వాజ్ అన్నారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంస్కృతం ఉంటే అనేకమంది విద్యార్థులు అడ్మిషన్లు తీసుకునే అవకాశం ఉందన్నారు. సంస్కృత భాషే మన దేశ రాష్ట్ర సంస్కృతీ సంప్రదాయాలను నేర్పుతుందన్నారు. శంకర్, బసవేశ్వర్, వెంకటేష్, గిరీష్, దేవయ్య, బాలరాజు, నాగార్జున, సంస్కృత అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆలయ నూతన కమిటీ ఎన్నిక



ధర్పల్లి: హొన్నాజీపేట్ గ్రామ పరిధిలోగల రామగిరి(రామన్న పాదాలు) ఆలయ కమిటీని బుధవారం నూతనంగా ఎన్నుకున్నారు. ఆలయ అడ్‌హక్ కమిటీ ఆహ్వానం మేరకు పోతునూర్ గుట్ట దత్త ఆశ్రమం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చినందపురి అప్ప స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీలో సభ్యులుగా బాగా రెడ్డి, రామకృష్ణ, దేష్‌నాయక్, అంజయ్య, గంగారాం, పంతులు, గోపాల్, వివేకానంద, లక్ష్మీ, గంగానర్సయ్య, విట్టల్‌రెడ్డి, సాయిలు, నర్సారెడ్డి, గంగయ్య, శేఖర్ ఎన్నికయ్యారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)	
స్క్రీన్-1	జింఖానా-11.00.4.40.7.40.10.30
అర్జున్ సన్నాఫ్ వైజయంతి-1.40	
స్క్రీన్-2	సారంగపాణి జాతకం-10.40, 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-3	చౌర్యపాఠం -11.0
సూర్యాపేట జంక్షన్ -4.40, 10.20	
అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి -7.30	
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)	
స్క్రీన్-1	సారంగపాణి జాతకం - 10.40, 1.30, 4.20, 7.10, 10.00
స్క్రీన్-2	నె జహ-2(3డీ-ఇంగ్లీష్)-10.30, 7.40
జింఖానా-1.40, 4.40	
తుడరుమ్-10.40	
స్క్రీన్-3	జింఖానా -11.25, 7.25 చౌర్యపాఠం - 2.20 అంటిల్‌డాన్(ఇంగ్లీష్)-5.00, 10.20
స్క్రీన్ -4	అంటిల్‌డాన్-10.40
అర్జున్ సన్నాఫ్ వైజయంతి-1.00,7.20	
తుడరుమ్-4.00 -జింఖానా-10.20	
లలితామహల్	సారంగపాణి జాతకం
దేవి	జింఖానా -11.00 2.00
అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి - 6.00 10.00	
నటరాజ్	సూర్యాపేట్ జంక్షన్ (హిందీ)
విజయ్	ఓదెల